# పుతిన్ ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ: ఇండియా టుడేకి ఇచ్చిన పూర్తి సంభాషణ (తెలుగు అనువాదం)



(డిసెంబర్ 4, 2025న క్రెమ్లిన్ లో రికార్డు చేసిన 60 నిమిషాల ఇంటర్వ్యూ %--% ఇంటర్వ్యూ చేసింది అంజనా ఓం కశ్యప్ %ఌ% గీతా మోహన్)ప్రశ్న: మీరు 25 ఏళ్లుగా రష్యాకు నాయకత్వం వహిస్తున్నారు. ఇది చాలా అరుదైన రికార్డు. ఈ దీర్ఘకాల పాలనకు రహస్యం ఏమిటి?పుతిన్: రహస్యం ఏమీ లేదు. ప్రజలు నమ్మకంగా ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. 1990లలో రష్యా పతనమైంది %--% ఆర్థికంగా, రాజకీయంగా, సైనికంగా. ప్రజలు దేశాన్ని మళ్లీ గౌరవించే స్థితికి తీసుకురావాలని కోరుకున్నారు. నేను ఆ ఆశయాన్ని నెరవేర్చడానికి ప్రయత్నించాను. అంతే.ప్రశ్న: డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మీరు ఆయనతో రెండు సార్లు పనిచేశారు. ఈసారి రష్యా-అమెరికా సంబంధాలు ఎలా ఉంటాయని అనుకుంటున్నారు?పుతిన్: ట్రంప్ ఒక వ్యాపారవేత్త. ఆయనకు లాభనష్టాలు అర్థమవుతాయి. ఉక్రెయిన్ యుద్ధం అమెరికాకు ఏం లాభం ఇస్తోంది? ఏమీ లేదు %--% డబ్బు వ ృథా అవుతోంది, యూరప్‌లో అస్థిరత పెరుగుతోంది. ట్రంప్ దీన్ని అర్థం చేసుకుంటాడు. రష్యాతో ఒప్పందం చేసుకోవడం అమెరికాకు మేలు చేస్తుందని ఆయన భావిస్తే, ఆ దిశలో అడుగులు వేస్తాడు. మేము సిద్ధంగా ఉన్నాం. (ఇండైరెక్టుగా వాడికి బిజినెస్ కావాలి, ఎదుటోడు ఏమైనా పర్లేదు. ఇలాంటి ఆలోచనతో ఎంత దూరం వెళ్తాడో చూద్దాం అని పుతిన్ ఉద్దేశ్యం)ప్రశ్న: ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎప్పుడు ముగిస్తారు?పుతిన్: యుద్ధం మా ఎంపిక కాదు. 2014లో కీవ్‌లో పశ్చిమ దేశాల ఆధారిత రాజకీయ తిరుగుబాటు (కూప్) చేశాయి. మిన్స్క్ ఒప్పందాలను జర్మనీ మాజీ ఛాన్సలర్ ఒప్పుకున్నట్టుగా %--% ఉక్రెయిన్‌ను మోసం చేయడానికే ఆ ఒప్పందాలు చేశామని చెప్పారు. మేము రష్యా మాటను నమ్మమని కోరుకోవడం లేదు %--% వాళ్లే ఆ మాట చెప్పారు కదా! ఇప్పుడు మా షరతులు స్పష్టం: ఉక్రెయిన్ నిరాయుధీకరణ, నాటోలో చేరకపోవడం, రష్యన్ భాషా హక్కులు, క్రిమియా %ఌ% నాలుగు ప్రాంతాలు రష్యాలో భాగమే అనే గుర్తింపు. ఇవి నెరవేరితే రేపే యుద్ధం ఆగిపోతుంది.ప్రశ్న: భారత్-రష్యా సంబంధాలు ఎప్పటికీ మారవని మీరు చెబుతుంటారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పశ్చిమ దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. భారత్ మాత్రం కొనసాగిస్తోంది. ఇది మిమ్మల్ని ఆశ్చర్యపరిచిందా?పుతిన్: ఆశ్చర్యం కాదు %--% ఇది భారత్ స్వభావం. భారత్ ఎప్పుడూ ఎవరి బెదిరింపులకు లొంగలేదు. 1971లో అమెరికా ఏడో నౌకాదళాన్ని బంగాళాఖాతంలోకి పంపినప్పుడు కూడా భారత్ తన మార్గంలోనే నడిచింది. ఇప్పుడు కూడా అదే. మీరు మా నుంచి చవకగా చమురు కొంటున్నారు, మేము మీ నుంచి ఔషధాలు, టెక్నాలజీ కొంటున్నాం %--% ఇది పరస్పర లాభం. ఇది దోస్తీ కాదు, వ్యాపారం మరియు వ్యూహాత్మక సహకారం.ప్రశ్న: చైనాతో మీ సంబంధాలు చాలా దగ్గరయ్యాయి. ఇది భారత్‌ను ఆందోళన చెందిస్తోంది కదా?పుతిన్: చైనాతో మా సంబంధాలు భారత్‌కు వ్యతిరేకం కాదు. భారత్-చైనా మధ్య సరిహద్దు సమస్యలు మా వల్ల రాలేదు %--% అది బ్రిటిష్ వలస పాలన నుంచి వచ్చిన సమస్యలు. మేము ఎప్పుడూ భారత్-చైనా మధ్య యుద్ధం కోరుకోలేదు. రష్యా భారత్‌కు400 ఇస్తుంది, చైనాకు -35 ఇస్తుంది %--% ఇది వ్యాపారం. రెండు దేశాలతోనూ మా సంబంధాలు స్వతంత్రంగా ఉంటాయి.ప్రశ్న: భారత్ క్వాడ్‌లో ఉంది, అమెరికాతో దగ్గరవుతోంది. ఇది రష్యాకు సమస్య కాదా?పుతిన్: భారత్ ఎప్పుడూ తన స్వతంత్ర విదేశాంగ విధానం కలిగి ఉంటుంది. 1950-60లలో నెహ్రూ నాన్-అలైన్డ్ మూవ్‌మెంట్ ప్రారంభించినప్పుడు మేము మద్దతు ఇచ్చాం. ఇప్పుడు క్వాడ్‌లో ఉన్నా, భారత్ తన అవసరాలను కాపాడుకుంటుంది. మేము దాన్ని గౌరవిస్తాం.ప్రశ్న: మీరు ఇండియాలో బ్రహ్మోస్, %ూఖ%-203 తయారీ, అణు రియాక్టర్లు, ఇప్పుడు రష్యన్ ఆయిల్ రిఫైనరీలు కూడా పెట్టుబడులు పెట్టాలని అనుకుంటున్నారు. ఇదంతా ఆంక్షలను దాటవేయడానికా?పుతిన్: (నవ్వుతూ) ఆంక్షలు మమ్మల్ని బలహీనపరుస్తాయని వాళ్లు అనుకున్నారు. కానీ మేము బలోపేతమయ్యాం. భారత్‌లో రిఫైనరీ పెట్టడం అంటే మీకు చవకైన ఇంధనం, మాకు స్థిరమైన మార్కెట్. ఇది గెలుపు-గెలుపు సిట్యువేషన్. ఆంక్షలు లేకపోయినా మేము ఇదే చేసేవాళ్లం.ప్రశ్న: మీరు ఎప్పుడూ రిటైర్ అవుతారు? 2036 వరకు కొనసాగుతారా?పుతిన్: (నవ్వుతూ) నేను రిటైర్ అయినప్పుడు మీడియాలో మొదట తెలుసుకుంటారు. ఇప్పుడు రష్యా స్థిరత్వం అవసరం. ఒకవేళ నేను వెళ్లిపోతే ఎవరూ దేశాన్ని విడదీయకుండా చూడాలి. అది జరిగే వరకు నేను ఉంటాను.(పుతిన్ ఈ ఇంటర్వ్యూలో ఎప్పుడూ లేవడం చేయలేదు, నవ్వడం కొద్దిగానే చేసారు, కానీ చాలా నిశ్చయంగా మాట్లాడారు. దీని ఉద్దేశ్యం ఏంటంటే భారత్ విషయంలో రష్యా ఎంత స్థిరంగా నిశ్చయంగా బిజినెస్ చేస్తుందో తెలుస్తోంది)

## 'ఇంటి పోరు' ఇంతింత కాదయా - పలు స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారుల మధ్యే పోరు

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సందడి నెలకొంది. తొలి దశ ఎన్నికలు జరిగే ఏడు మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో సర్పంచి, వార్డు సభ్యులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కనీసం 90 స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందుతారని అధికార పార్టీ నాయకులు భావిస్తున్నారు. అయితే చాలా చోట్ల 'రెబల్స్' బరిలో నిలవడం వల్ల ఇంటి పోరుతో సతమతమవుతున్నారు.బరిలో 476 మంది సర్పంచి అభ్యర్థులు : ఖమ్మం జిల్లాలో తొలి విడతలో 192 గ్రామ పంచాయతీలకు 20 సర్పంచి స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 172 గ్రామపంచాయతీల్లో సర్పంచి పదవి కోసం 476 మంది పోటీపడుతున్నారు. ఎక్కువ పంచాయతీల్లో ఇద్దరు, ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులే బరిలో నిలిచారు. ఉపసంహరణ గడువు వరకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నించినా రెబెల్స్ శాంతించడం లేదు. దీంతో ఆయా స్థానాల్లో పోటీ అనివార్యం అయింది. బోనకల్లు మండలంలో రాపల్లి, మోటమర్రి, చిన్నబీరవల్లిలో ఈ పరిస్థితి నెలకొంది.రెండు వర్గాలుగా విడిపోయి ప్రచారం : మధిర మండలం నాగవరప్పాడులో ముగ్గురు అభ్యర్థులూ కాంగ్రెస్ మద్దతుదారులే. ఇక్కడ ఒక అభ్యర్థికి బీఆర్?ఎస్? శ్రేణులు అండగా నిలుస్తున్నట్లు సమాచారం. 450 ఓట్లున్న బయ్యారంలో నలుగురు బరిలో నలిచారు. వీరిలో కాంగ్రెస్ మద్దతుదారులు ముగ్గరు ఉన్నారు. నక్కలగరుబులోనూ అధికార పార్టీ రెండు వర్గాలుగా విడిపోయి ప్రచారం చేస్తోంది. మాటారుపేటలో కాంగ్రెస్, జనసేన (బీఆర్?ఎస్? మద్దతుతో) బలపరిచిన అభ్యర్థులు పోటీపడుతున్నారు.కొనసాగిన నామినేషన్ల స్వీకరణ : మూడో విడత ఎన్నికలు జరిగే ఏడు మండలాల్లోని 191 గ్రామ పంచాయతీల్లో నామిన్లను గురువారమూ తీసుకున్నారు. రెండో రోజు సర్పంచి స్థానాలకు సింగరేణి మండలంలో 73, కల్లూరు మండలంలో 35, సత్తుపల్లి మండలంలో 34, వేంసూరు మండలంలో 29, ఏన్కూరు మండలంలో 21, పెనుబల్లి మండలంలో 12 నామపత్రాలు దాఖలయ్యాయి. ఇవాళ చివరిరోజు కావడంతో కార్యాలయాల వద్ద రద్దీ కనిపించింది.తప్పిచేందుకు రాయబారాలు : రెండో విడత ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీల్లో నామినేషన్ వేసిన పలువురు అభ్యర్థులను వివిధ పార్టీల నాయకులు బుజ్జగించే పనిలో పడ్డారు. శనివారం వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఖమ్మం గ్రామీణం, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో 183 గ్రామ పంచాయతీల్లో సర్పంచి స్థానాలకు 1,055 నామపత్రాలు దాఖలయ్యాయి. ఆయా మండలాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల జాబితాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.ఖమ్మం గ్రామీణ మండలం కాచరాజుగూడెంలో అధికార పార్టీ నాయకులు ఆరుగురు, జీళ్లచెరువు, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, బీరోలులో ఇద్దరేసి చొప్పున, కొక్కిరేణిలో ముగ్గరు అభ్యర్థులు పోటీపడుతున్నారు. కాంగ్రెస్ మద్దతుదారులతో పాటు విపక్షాలు బలపరిచిన అభ్యర్థులనూ బరిలోంచి తప్పిచేందుకు రాయబారాలు సాగుతున్నాయి.

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్వగ్రామం రాజూరా సర్పంచ్ ఏకగ్రీవం.

- సర్పంచ్కు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.









**బోథ్, డిసెంబర్ 5(డిడి9వా- ర్త):-**
ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నెరడిగొండ మండలంలోని రాజూరా గ్రామమ్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సొంత ఊరు. స్థానిక ఎన్నిక లలో భాగంగా శుక్రవారం రోజు ఆ ఊరు సర్పంచ్,ఉప సర్పంచ్ %ఌ%8 మంది వార్డు మెంబర్ల పదవులు గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ గా జాదవ్ స్వరాజ్,ఉప సర్పంచ్ గా రాథోడ్ బాపురావును ఎన్నుకో8మంది వార్డు సభ్యులుగామీరాబాయి రాథోడ్, జాదవ్ సంజుల, రెనా బాయి, అశోక్ జాదవ్, మెగాజీ,రాథోడ్ బాపురావు,అడ్లూరి సాయమ్మ,రాథోడ్ అమం సింగ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్నిక అయిన వారిని అభినందిస్తూ,శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఏకగ్రీవ సర్పంచ్, ఉప సర్పంచ్






**బోథ్, డిసెంబర్ 5(డిడి9వార్త):-**
బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ మండలంలోని కొరిటికల్ (కే) గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం భీం రావు, ఉప సర్పంచ్ కటారే నూర్ సింగ్‌లు శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేరడి గొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ లో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పిపార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందరరేగా కాంగ్రెస్ నాయకుడు ఆడే గజేందర్ మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల అభివ ృద్ధి బాధ్యతను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని ఆయన హామీ ఇచ్చారు. అధికార పార్టీలో ఉంటేనే గ్రామాల అభివ ృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు తనవంతు క ృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే 10 లక్షలతో పాటు,ఇతర మార్గాల లభించే నిధులతో 10 లక్షలవరకు రూపాయలు మంజూరు చేయిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, అర్క సీతారాం పటేల్, సిడం జనార్దన్, ఆత్రం చిత్రు, మహాదు కరోబారి నాయకులు ఆత్మ డైరెక్టర్ అందు సింగ్, మాజీ



ఉప సర్పంచ్ సాబ్లే నూర్ సింగ్, పవార్ విఠల్, సాబ్లే కార్తర్ సింగ్, జట్వే షేర్ సింగ్, అర్క అనిల్, గోతి గణేష్ పాల్గొన్నారు.

# ఈ ఒక్క యాప్‌తో ఫోన్‌కు భద్రత, సైబర్ నేరాలకు చెక్

సైబర్ నేరాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. తెల్లారితే చాలు. ఇందుకు సంబంధించిన వార్తలే అంతటా. టెక్నాలజీ పెరిగే కొద్దీ అందుకు తగ్గట్టుగానే ఈ సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయి. పోగొట్టుకున్న సొమ్మును రికవర్ చేసే అవకాశం కూడా తక్కువగా ఉడడం వల్ల కోట్ల రూపాయలు నష్టపోవాల్సి వస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది.ఇప్పుడు సంచార్ సాథీ యాప్‌ను తీసుకుని రావడం వాటిల్లో ఒకటే అంటోంది . ఇకపై ఈ యాప్ డిలీట్ చేయడానికి కూడా వీల్లేకుండా అన్ని ఫోన్లలోనూ డిఫాల్ట్‌గా ఉండాల్సిందేనని ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి అలజడి మొదలైంది. ఈ కారణంగానే కేంద్రం కాస్త వెనక్కి తగ్గి నిబంధనల్లో మార్పు చేయాల్సి వచ్చింది. అసలు ఏంటీ వివాదం? సంచార్ సాథీ యాప్ ఎలా పని చేస్తుంది? వచ్చిన అభ్యంతరాలేంటి? కేంద్రం చేసిన మార్పులేంటి మొబైల్?లో డిఫాల్ట్?గా సంచార్ సాథీ యాప్? : సంచార్ సాథీ. ఇదేం కొత్తది కాదు. రెండేళ్ల క్రితమే కేంద్ర ప్రభుత్వం ఈ పోర్టల్ తీసుకుని వచ్చింది. తరవాత ఈ ఏడాది జనవరిలో సైబర్ నేరాలను అడ్డుకునేందుకు ఉద్దేశించిన సంచార్ సాథీ అప్లికేషన్ తెచ్చింది. పోర్టల్ వచ్చి రెండేళ్లవుతోందన్న మాటే కానీ ఈ సర్వీస్‌లు వాడుకుంటున్న వారి సంఖ్య చాలా తక్కువ. అందుకే ఇకపై అందరూ ఈ సేవలు వాడుకునే విధంగా కేంద్రే జోక్యం చేసుకుంది. మొబైల్‌లో డిఫాల్ట్‌గా సంచార్ సాథీ యాప్ ఉండాలని ప్రకటన చేసింది.సంచార్ సాథీ సేఫేనా? - అవసరమైతే యాప్ డిలీట్ చేసుకోవచ్చంటున్న కేంద్ర ప్రభుత్వం




(%జుఎ)%ప్రైవేట్?గా ఉత్తర్వు జారీ : ఈ మేరకు నవంబర్ 28వ తేదీన ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను ప్రైవేట్‌గా ఉంచింది. యాపిల్, సామ్‌సంగ్, షియోమి, వివో, అప్పో సంస్థలకు ఈ ఆర్డర్‌లు జారీ అయ్యాయి. కొత్త ఫోన్‌లలో తప్పనిసరిగా ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసి ఉండాలని తేల్చి చెప్పింది. అంతే కాదు. 90 రోజుల్లో ఇది అమల్లోకి రావాలని స్పష్టం చేసింది. పాత మొబైల్స్‌లో అయితే సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్‌తో పాటు ఈ యాప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.కేంద్రం నిబంధనల్లో సడలింపు : సంచార్ సాథీ యాప్ డిఫాల్ట్‌గా ఉండాలి అనగానే ప్రతిపక్షాలు చేసిన మొదటి వాదన ఏంటంటే వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లుతుందని. ఈ యాప్ డిఫాల్ట్‌గా ఉండడం వల్ల ఓ వినియోగదారుడు చేసే ప్రతి ఫోన్ కాల్, పంపే ప్రతి మెసేజ్‌పైనా నిఘా ఉంటుందని, దీని వల్ల ప్రైవసీకి విలువే ఉండదని కాంగ్రెస్ వాదించింది. రాజ్యాంగానికే విఘాతం కలిగించే విధంగా ఉందనీ మండి పడింది. స్మార్ట్‌ఫోన్లు అన్నింటిపైనా కేంద్రం నిఘా ఉంటుందన్నది ఆ పార్టీ వ్యక్తం చేస్తున్న అభ్యంతరం. మొబైల్ సంస్థలు కూడా దీనిపై పూర్తి స్థాయిలో సానుకూలంగా స్పందించినట్టుగా లేవు.యాపిల్ అయితే నేరుగానే అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. డిఫాల్ట్‌గా యాప్ ఉంచడం అనేది సాధ్యం కాదు అని కాస్త గట్టిగానే తేల్చి చెప్పినట్టు తెలుస్తోంది. ఇంత జరిగాకే కేంద్రం ఈ నిబంధనల్లో కాస్త సడలింపు చేసింది. పార్లమెంట్‌లోనూ ఈ వ్యవహారంపై అలజడి రేగడం వల్ల స్వయంగా టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఓ ప్రకటన చేశారు. ఈ వివాదం ఓ కొలిక్కి తెచ్చేందుకు స్పష్టత ఇచ్చారు.

